ప్రజాశక్తి

సోమవారం 29 ఏప్రిల్ 2024 8 పేజీలు

కర్నూలు

నంద్యాల

నంద్యాలలో ఎవరి జెండా ఎగరేనో..?

- టిడిపి, వైసిపి పోటాపోటీ ప్రచారం

- ఇండియా బ్లాక్ పార్టీల సహకారంతో కాంగ్రెస్

నంద్యాల నియోజకవర్గంలో 2024 సార్వత్రిక ఎన్నికలలో వైసిపి, టిడిపి, కాంగ్రెస్, తదితర పార్టీలు తలపడనున్నాయి. అందులో ఈసారి ప్రధానంగా వైసిపి, టిడిపి పార్టీల మధ్య బలమైనపోటీ ఉంటుంది. వైసిపి తరుపున సిట్టింగు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, టిడిపి తరుపున మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, కాంగ్రెస్ తరపున గోకుల్ కృష్ణారెడ్డి ఉన్నారు. మిగతా వారు పోటీలో ఉన్నా అంత ప్రభావం చూపకపోవచ్చు. వైసిపి ప్రభుత్వం చేసిన, చేయబోయే అభివృద్ధి, సంక్షమం గెలిపిస్తుందని వైసిపి అభ్యర్థి ధీమాతో ఉన్నారు. వైసిపి వైఫల్యాలు, టిడిపి సూపర్‌సిక్స్ పథకాలు గెలిపిస్తాయని టిడిపి అభ్యర్థి ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పాంచ్‌న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీస్ , ఇండియా బ్లాక్ పార్టీల సహకారంలో ప్రచారం చేస్తున్నారు. ఓటరు ఎటు మొగ్గుచూపుతారో వేచి చూడాలి.

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల నియోజకవర్గం గురించి : నంద్యాల నియోజకవర్గానికి ఒక ఉప ఎన్నికతో సహా 14 సార్లు ఎన్నికలు జరుగాయి. అయిదు సార్లు కాంగ్రెస్, కాంగ్రెస్ (ఐ)లు, నాలుగు సార్లు తెలుగుదేశం, ఒకసారి జనతా పార్టీ గెలుపొందాయి. నాలుగుసార్లు స్వతంత్ర అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు. 1952లో ఎం.సుబ్బారెడ్డి, 1955లో రామిరెడ్డి, మరోసారి 1962లో ఎం.సుబ్బారెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. 1972లో బొజ్జా వెంకటరెడ్డి గెలుపొందారు. ఈ విధంగా ఒక నియోజకవర్గంలో నాలుగుసార్లు ఇండిపెండెంట్లు గెలవడం అరుదు.

పునర్విభజనలో భాగంగా నంద్యాల పట్టణం, రూరల్ గ్రామాలతో పాటు ఆళ్లగడ్డలో ఉన్న గోస్పాడు మండలం నంద్యాల నియోజక వర్గంలోకి వచ్చి చేరింది. నంద్యాల నియోజకవర్గంలో ఉన్న మహానంది, బండి ఆత్మకూరు శ్రీశైలం నియోజకవర్గంలో కలిశాయి. ఉన్న రెండు మండలాలతో నంద్యాల అసెబ్లీ నియోజకవర్గంగా ఏర్పడింది.

1952 నుండి నేటి వరకు ఏ పార్టీ నుండి ఎన్ని సార్లు ఎవరు గెలిచారనేది పరిశీలిస్తే నాలుగు పర్యాయలు నంద్యాల నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్లను గెలిపించుకున్న చరిత్ర ఇక్కడి ఓటర్లకు ఉంది. వార్త 3లో

నంద్యాల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి

నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గోకుల్ కృష్ణా

గడువులోగా బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సాధారణ ఎన్నికలు-2024కు సంబంధించిన బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను అదేశించారు. స్థానిక ఎన్ఆర్ పేటలోని ప్రభుత్వ ప్రాంతీయ ముద్రణ కార్యాలయంలో సాధారణ ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ ప్రక్రియను కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవ తేజతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి.జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పరిశీలించారు. డాక్టర్ సృజన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు - 2024కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంటు స్థానాలకు సంబంధించిన బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్‌కు వార్త 3లో

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర సృజన

అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- ప్రజాగళం సభల్లో చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి - కౌతాళం/కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో పశ్చిమ ప్రాంతం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఆదివారం కర్నూలు జిల్లా కౌతాళం, గూడూరులో నిర్వహించిన ప్రజాగళం సభల్లో ఆయన మాట్లాడారు. కౌతాళం బస్టాండ్ కూడలిలో నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ తుంగభద్ర నదిపై ఎత్తిపోతల పథకాలు నిర్మించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ప్రాంతం నుండి ప్రతి సంవత్సరం వలసలు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టడానికి పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఆర్డీఎస్‌కు రూ.1955 కోట్లు, వేదవతికు రూ.1942 కోట్లు కేటాయించినా కూడా జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. తుంగభద్రలో వరద జలాలను

మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

వినియోగంలోకి తీసుకువచ్చి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రాధాన్యత వార్త 3లో

సుద్దవాగుకు

రక్షణ గోడ పూర్తి చేయిస్తాం

- సిపిఎం అభ్యర్థి గౌడ్ దేశాయ్

- ముమ్మరంగా సాగుతున్న ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

శుద్ధవాగు రక్షణ గోడ పనులను పూర్తి చేయించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని సిపిఎం పాణ్యం నియోజకవర్గ అభ్యర్థి డి.గౌస్ దేశాయ్ పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని అర్హులైన పేదలందరికీ సొంత ఇంటిని నిర్మించి ఇస్తామని, మౌలిక సదుపాయాలతో కాలనీలను అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్, సిపిఐ, అమ్ఆద్మీ ఉమ్మడి పార్టీలు బలపరిచిన సిపిఎం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి డి గౌస్ దేశాయి అన్నారు. ఆదివారం ఆయన నగరంలోని నందూరి ప్రసాదరావు నగర్లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి పూలే అంబేద్కర్ నగర్, సమత నగర్, ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నగర్, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీ, సోమిశెట్టి నగర్‌లలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. కాలనీలో ప్రజలు ఆయనకు అడుగున పూలమాలలతో, వార్త 3లో

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం పాణ్యం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్

ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి- మద్దికేర

ఇండియా బ్లాక్ కర్నూలు ఎంపి అభ్యర్థి రాంపుల్లయ్యను, పత్తికొండ సిపిఐ అభ్యర్థి రామచంద్రయ్యను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. . మండల కేంద్రమైన మద్దికేరలో పెట్రోల్ బంకు నుండి పోలీస్ స్టేషన్ వరకు బైకు ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసారన్నారు. పక్క రాష్ట్రం నుండి అక్రమ మద్యం తరలివస్తున్నా పోలీసులు అడ్డుకోవడం లేదని మండపడ్డారు. ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో ఒక్క సాగునీటి, తాగునీటి, ప్రాజెక్టులు కట్టలేని చేతగాని ప్రభుత్వమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వ్యవస్థలన్నీ ప్రైవేటీకరణ చేసి దేశాన్ని నాశనం చేసిన బిజెపిని వచ్చే ఎన్నికల్లో గద్దె దింపాలని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాలకు ఉద్యోగాలు, పరిశ్రమలు, తాగినీటి సాగునీటి ప్రాజెక్టులు, వచ్చి దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ప్రజలు గమనించి ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ సహకరించి గెలిపించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రాష్ట్ర కిసాన్ సభ అధ్యక్షులు, మండలం ఇన్చార్జి మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు, సిపిఐ నాయకులు కోదండ రాముడు ,హనుమన్న,వలి పాషా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుషోలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

మహేంద్ర బాబు ఎన్నిక పట్ల హర్షం

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఉద్యోగుల సర్వీస్ సంఘం రాష్ట్రఉపాధ్యక్షుడిగా కర్నూలు జిల్లా నుండి మహేంద్ర బాబు ఎన్నిక కావడం పట్ల కర్నూలు జిల్లా జేఏసీ చైర్మన్ వి. సి. హెచ్. వెంగల్ రెడ్డి , వ్యవసాయ శాఖ కర్నూలు జిల్లా కార్యదర్శి ఎంసి.కాశన్న అగ్రికల్చర్ ఉద్యోగుల కర్నూలు జిల్లా అధ్యక్షులు కె.రవి ప్రకాష్‌రావు హర్షం వ్యక్తం చేశారు. మహేంద్ర బాబు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు.

మహేశ్వరయ్య స్మారక సాహిత్య పురస్కార కమిటీ ఎన్నిక

అధ్యక్షకార్యదర్శులుగా డి.అయ్యన్న, ఆవుల చక్రపాణియాదవ్

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

సాహితీ స్రవంతి జిల్లా సహాయ కార్యదర్శిగా, నగరకమిటీలో కీలకమైన బాధ్యతల్లో ఉండి 2021లో కరోనాకు బలైన సంకటి మహేశ్వరయ్య పేరుతో ప్రతీ ఏడాది ఉత్తమ సాహిత్యాన్ని ప్రోత్సహించేందుకు కర్నూలు జిల్లా కమిటీ మహేశ్వరయ్య స్మారక సాహిత్య పురస్కారం అందిస్తుంది. ఇందులో భాగంగా 2023 జనవరి 1 నుండి డిసెంబర్ 31 వరకు ప్రచురితమైన ఉత్తమ రచనలను ఎంపిక చేసే క్రమంలో మహేశ్వరయ్య స్మారక సాహిత్య పురస్కారకమిటీని కొత్తగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆదివారం ఉదయం 10.00లకు కెకె భవన్‌లో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో పురస్కార కమిటీకి నూతన అధ్యక్షులుగా దాడపోగు అయ్యన్నను, ప్రధానకార్యదర్శిగా ఇవుల చక్రపాణియాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా ఎంపి బసవరాజు, డి.పార్వతయ్య, విజయులు తనగల, పులిచేరి మహేశ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. కమిటీ సమావేశమై విధివిధానాలు రూపొందించి ప్రకటన విడుదల చేస్తామని కొత్తగా ఎన్నికైన కమిటీ ప్రకటించింది. కొత్తగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులను కమిటీ సభ్యులను సమావేశానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్, కార్యదర్శి జంధ్యాల రఘుబాబులు అభినందించారు.

షరీన్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రజా సమస్యలు తీరాలంటే సిపిఎంను గెలిపించండి

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

ప్రజా సమస్యలు తీరాలంటే సిపిఎం అభ్యర్థి డి గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు రామన్న అన్నారు. ఆదివారం షరీన్ నగర్లో ఓ ఇంటిపై ఉన్న కరెంటు తీగలు పరిశీలించారు. ప్రమాదంగా ఉన్న కరెంటు తీగలను సురక్షితంగా మార్చాలని కోరారు. సిపిఎం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి డి గౌస్ దేశాయిని గెలిపించాలని కోరుతూ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎల్లవేళలా పేదల పక్షాన నిలబడి పోరాడే వ్యక్తి డి.గౌస్ దేశాయ్ అని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏసు, నాగేష్ రాఘవేంద్ర, రంగప్ప, అబ్దుల్లా, గోవర్ధన్ పాల్గొన్నారు.

ఇండియా బ్లాక్ అభ్యర్థులకు ఓటేయండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి.గురు శేఖర్ కోరారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌లోని 50 వార్డులో ముఖ్య కార్యకర్తల సమావేశం నగర కార్యదర్శి సి.శేషాద్రి అధ్యక్షతన కొత్త బస్టాండ్ దగ్గర గల వీరనారి ఐలమ్మ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు సి.గురు శేఖర్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్.రాధాకృష్ణ రజక వృత్తిదారుల సంఘం ఓల్డ్ సిటీ కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసులు మాట్లాడారు. రజక వృత్తిదారుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ కౌసల్యయోజన పథకం ద్వారా రూ.2 లక్షల బిసి వృత్తిదారులకు రుణాలు ఇస్తామని చెప్పిన మాటలు ఉత్తుత్తి మాటలు గానే మిగిలి పోయాయని ఓట్లు కోసం చెప్పిన మాటలుగానే ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం 56 కార్పొరేషన్ ద్వారా బిసి వృత్తిదారులకు మేలు చేస్తామని, ఉపాధిని కల్పిస్తామని చెప్పిన మాటలు మోసపూరితమైన మాటలు గాని మిగిలేయని అందువలన కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి, బిజెపిని సపోర్ట్ చేస్తున్నటువంటి తెలుగుదేశం, జనసేన, లాంటి పార్టీలు, బిసిలకు వృత్తిదారులకు మేలు చేయకపోగా అనేక రకాల వారాలను మోపినావని, బిజెపి టిడిపి జనసేన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలన్నీ రానున్న రోజుల్లో ఇంకా అనేక రకాల భారాలు మోపి వృత్తిదారులకు తీవ్ర అన్యాయం చేయబోతున్నాయని ఆయన అన్నారు. ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించండని, పాణ్యం నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి డి గౌస్ దేశ గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు, పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్ హస్తం గుర్తుకు మీ అమూల్యమైన ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు. రజకులకు రక్షణచట్టం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేవారు. రజక వృత్తిదారుల సంఘం కర్నూలు ఓల్డ్ సిటీ అధ్యక్షురాలు జయమ్మ న్యూ సిటీ అధ్యక్షుడు రాముడు జిల్లా కమిటీ సభ్యులు ఎల్లయ్య రవిశంకర్ రమణ కోడుమూరు పాణ్యం నాయకులు మద్దిలేటి కర్రన్న చంద్రన్న కురుమూర్తి పకీరప్ప , చందు మహిళా నాయకులు రేణుక, పద్మ, దుర్గమ్మ, వృత్తిదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గురుశేఖర్

సంక్షేమంతోనే పేదల అభివృద్ధి: రమ్య రెడ్డి

ప్రజాశక్తి-తుగ్గలి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదలు అభివృద్ధి చెందుతున్నారని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి కోడలు రమ్యరెడ్డి అన్నారు. ఆదివారం ముక్కెళ్ళ, రాంకొండ, పెండెకల్లు ఆర్ ఎస్, రాంపల్లి తదితర గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా సిఎం జగన్ సంక్షేమం పథకాలను అందించారని, గత టిడిపి ప్రభుత్వం పేదలను పట్టించుకోలేదని ఆమె విమర్శించారు. తమ ప్రభుత్వంలో గ్రామాలలో సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు వెల్నెస్ కేంద్రాలు నిర్మించామని దీంతో ప్రజలకు కావలసిన సౌకర్యాలు త్వరితగతిన స్థానికంగా అందుకున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రంలో జగన్ గాలి వీస్తుందని, మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. నాగభూషణం రెడ్డి, సర్పంచి మునీంద్ర,చంద్రశేఖర్ రెడ్డి, మధు యాదవ్,గిడ్డయ్య, వెంకటేష్, రంగడు, పురుషోత్తం, లక్సమన్ స్వామి, ఈశ్వర్‌రెడ్డి, ముని, చంద్ర వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్‌ని గెలిపించండి

33 వ వార్డులు విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్ : కల్లూరు 33 వ వార్డు అయ్యప్ప స్వామి నగర్‌లో సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్‌ని గెలిపించాలని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ నిస్వార్థ సేవ చేస్తున్న వ్యక్తికి పట్టం కట్టాలని సిపిఎం నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్, నగర నాయకులు, సుదాకరప్ప, వెంకట రాముడు, శ్రీనివాసులు అన్నారు. ఆదివారం 33 వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి సిపిఎం నిరంతరం ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేస్తున్నారని, అలాంటి పార్టీని గెలిపించాలన్నారు. త్రిపుర, కేరళ లాంటి రాష్టాల్లో నేటికి ప్రజల సమస్యలు అజెండాగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సిపిఎం అధికారంలో ఉన్న రాష్టాల్లో,అధికారంలో ఉండే ఎమ్మెల్యే స్థానాల్లో ప్రజల పక్షాన పోరాటం చేస్తూ వారి డిమాండ్ల సాధన కృషి చేశారన్నారు. ఈ ఏడాది నిర్వహించిన అంగన్వాడీ,హెల్పర్స్, టీచర్స్ వేతనాలు పెంపులో పోరాటం చేసి సాధించడానికి సిపిఎం ఎంతగానో కషి చేసిందన్నారు. కార్మికుల హక్కుల సాధనకు ఎర్ర జెండా ఒక్కటే అండగా ఉంటుందన్నారు. నిబద్ధత ,నీతి, న్యాయం ఉండేది ఒక్క సిపిఎం తప్ప ఏ పార్టీలకు ప్రజలపై ఇసుమంత దయ కూడలేదన్నారు. అందుకు గాను సిపిఎం అభ్యర్థి సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

33వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎం. రాజశేఖర్, సుధాకరప్ప, తదితరులు

నంద్యాలలో ఎవరి జెండా ఎగరేనో..?

మొదటి పేజీ తరువాయి.. జనతా పార్టీకి కూడా ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ 4 పర్యాయలు, టిడిపి 4 పర్యాయలు, జనతా పార్టీ 1 పర్యాయం, కాంగ్రెస్ (ఐ) 1 పర్యాయం అభ్యర్దులు ఎమ్మెల్యేగా గెలిచారు. అందులో 1952 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.సుబ్బారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి జి.రామిరెడ్డి పైన 2,490 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1955లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థి జి.రామిరెడ్డి సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి ఎంఎస్. రెడ్డి పైన 11,558 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.1959 సం "జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జివి.రెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థి పిఎరెడ్డిపైన 3,572 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. 1962 సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఎం.సుబ్బారెడ్డి కాగ్రెస్ అభ్యర్థి పిఎరెడ్డిపైన 851 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1967లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎస్‌బి. నబి సాహెబ్ ఇండిపెండెంట్ అభ్యర్థి సి. ఈశ్వరయ్యపై 11,513 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1972 ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచిన బొజ్జా వెంకటరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి ఎస్‌బి. నబి సాహెబ్ పైన 6,611 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1978లో జనతా పార్టీ తరుపున పోటీ చేసిన బొజ్జా వెంకట రెడ్డి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా బరిలో నిలిచిన నబి సాహెబ్ పైన 1,693 మెజార్టీతో గెలిచారు. 1983లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా అప్పుడే కొత్తగా స్థాపించిన తెలుగుదేశం పార్టీ తరుపున బరిలో నిలిచిన సంజీవరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి బివి. రెడ్డి పైన 23,241 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1985 లోనూ టిడిపి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ కాంగ్రెస్ అభ్యర్థి పార్ధసారథిరెడ్డిపైన 8,447 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1989 సంలో కాంగ్రెస్(ఐ) తరుపున బరిలో ఉన్న వి.రామనాథ్‌రెడ్డి టిడిపి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ పైన 7,212 ఓట్ల మెజార్టీతో గెలిచారు. 1994లో జరిగిన ఎన్నికల్లో మహమ్మద్ ఫరూక్ టిడిపి తరుపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి కెఎం. హుస్సేన్‌పై 39,813 ఓట్లు మెజార్టీతో గెలుపొంది టాప్‌హీరో అనిపించుకున్నారు. 1999లో ఇండిపెండెంట్ అభ్యర్థి ఎస్‌పివై రెడ్డి పైన తెలుగుదేశం పార్టీ నుండి బరిలోకి దిగిన ఎన్ఎండి ఫరూక్ 3,825 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. 2004 కాంగ్రెస్ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి టిడిపి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ పైన 48,677 ఓట్లు మెజార్టీ సాధించారు. 2009 లో జరిగిన ఎన్నికల్లో చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ నుండి బరిలో నిలిచిన ఎవి.సుబ్బారెడ్డి పైన కాంగ్రెస్ నుండి పోటీ చేసిన శిల్పా మోహన్ రెడ్డి 31,883 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

రాష్ట్ర విభజన తరువాత : 2014 ఎన్నికల్లో వైసిపి నుండి పోటీలో ఉన్న భూమా నాగిరెడ్డి సమీప ప్రత్యర్థి టిడిపి అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి పైన 3,604 ఓట్ల మెజార్టీ సాధించారు. 2019 ఎన్నికలలో టిడిపి అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి పైన వైసిపి అభ్యర్థి శిల్పా రవి చంద్ర కిషోర్‌రెడ్డి 32,427 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రస్తుతం జరుగనున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో శిల్పారవి చంద్ర కిషోర్ రెడ్డి వైసిపి తరుపున బరిలో ఉన్నారు. టిడిపి అభ్యర్థిగా సీనియర్ రాజకీయ నాయకుడు మాజీ మంత్రి ఎన్ఎండి,ఫరూక్, కాంగ్రెస్ పార్టీ నుండి గోకుల్‌కష్ణారెడ్డి నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుండి తలబడనున్నారు. వారిలో ప్రధానంగా రెండు పార్టీల మధ్యనే పోటీ తీవ్రంగా ఉండనుంది. మరి ఓటర్లు ఎవరికీ పట్టం కడుతారో వేచి చూడాల్సిందే. నవనందుల కోట నంద్యాలలో ఎవ్వరి జెండా ఎగరబోతుందో చూద్దాం...

ఎస్‌సి వర్గీకరణ చేపడతాం

- సామాజిక సమీకరణను విస్మరించిన జగన్
- గుండ్రేవుల సహా సాగునీటి ప్రాజెక్టుల చేపడతాం
- టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు
- గూడూరులో టిడిపి ప్రజా గళం సభ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్/గూడూరు

ఎస్‌సి వర్గీకరణ చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎబిసిడి వర్గీకరణ చేపడతామని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. సామాజిక సమీకరణను జగన్మోహన్ రెడ్డి విస్మరించారని ఆరోపించారు. ఆదివారం కోడుమూరు నియోజకవర్గంలోని గూడూరు పట్టణంలో సాయంత్రం టిడిపి ఆధ్వర్యంలో ప్రజాగళం సభ నిర్వహించారు. చంద్రబాబు మాట్లాడుతూ రాయలసీమలో అత్యధికంగా జగన్మోహన్ రెడ్డికి సీట్లు ఇచ్చినప్పటికీ ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు తమ హయంలో రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తే జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రూ.2000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. గుండ్రేవుల ప్రాజెక్టుకు దాదాపుగా రూ.2500 కోట్ల నిధులను విడుదల చేస్తే జగన్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చ లేదన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తప్పనిసరిగా గుండ్రేవుల సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ప్రకటించారు. ఎస్సీలపై అత్యధికంగా అట్రాసిటీ కేసులో నమోదు తో పాటు దాడులు కూడా ఈ ప్రభుత్వం ఆయాంలోనే జరిగాయన్నారు. ఎస్సీలలో సామాన్యులకు సీట్లను కేటాయించామన్నారు. జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో కొత్తగా ఏమీ లేదన్నారు. ఏమి చేయలేకనే మేనిఫెస్టోను విడుదల చేసి ఇక రాజీనామా కూడా చేశారని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ పథకాలను తప్పనిసరిగా అమలు చేసే తీరుతామని ఆయన ప్రకటించారు. ఎస్‌సిల పథకాలు అమలు చేసి మైనారిటీల హక్కులను పరిరక్షిస్తామని అన్నారు. కూటమి అభ్యర్థులైన బొగ్గుల దస్తగిరి బస్తిపాటి నాగరాజులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం గూడూరులోనే ఆయన రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి, టిడిపి సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

టిడిపి లో పలువురు చేరిక

వైసిపి నుండి సర్పంచులు ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం జెండాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సుద్దవాగుకు రక్షణ గోడ పూర్తి చేయిస్తాం

మొదటి పేజీ తరువాయి.. హారతులతో స్వాగతం పలికారు. ప్రజానాట్యమండలి కళాకారులు డప్పుల దరువులతో హోరెత్తిస్తూ ప్రచారానికి ముందు బాగాన ఉండి కార్యకర్తల్లో హుషారునింపారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి తిరుగుతూ తనకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 ఏళ్ళుగా పేదలు నివసించే కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలు లేకుండా పోయాయన్నారు. పూలే అంబేద్కర్ కాలనీలో రోడ్లు, విద్యుత్తు దీపాలు, మురుగు కాలువలు ఏర్పాటు చేయలేదన్నారు. పేదలు చిమ్మ చీకట్లోనే మురుగుకూపాల మధ్య జీవనం సాగించాల్సిన దుస్థితిని గత పాలకులు కల్పించారన్నారు. పేదలంటే ప్రభుత్వానికి అంత చులకనా అని ప్రశ్నించారు. నేటికీ లక్షలాదిమందికి ఇళ్ల స్థలాలు, ఇల్లు లేవని, ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో ఆర్భాటం, ఆడంబరం చేసింది తప్ప కాలనీల నిర్మాణం ఏమాత్రం చేపట్టలేదన్నారు. రెండు పర్యాయాలు ప్రజలు కాటసానిని గెలిపిస్తే పేదలకు ఏం ఒరగబెట్టారో చెప్పాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా ఉన్న 19వ వార్డులోనే ఇలాంటి పరిస్థితి ఉంటే సాధారణ వార్డుల్లో పరిస్థితి ఇంకెంత దారుణంగా ఉంటుందో చెప్పక్కర్లేదన్నారు. వరద రక్షణ గోడల నిర్మాణానికి రూ: 242 కోట్లు నాటి సిపిఎం ఎమ్మెల్యే గఫూర్ నిధులను సమీకరిస్తే వాటిని ఖర్చు చేయలేని చేతగాని స్థితిలో వైసిపి నాయకులు, అధికారులు ఉన్నారన్నారు. ఆ నిధులు ఏమయ్యాయో కూడా సమాధానం వారి నుండి లేదన్నారు. రక్షణ గోడ లేకపోవడంతో పేదల ఇళ్లకు వరదల ద్వారా ప్రమాదం పొంచి ఉందన్నారు. కాలనీలో తాగునీటికి ప్రజలు అష్టకష్టాలు పడాల్సి వస్తోందన్నారు. అర్ధరాత్రి పూట తాగునీటి కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూడాల్సి వస్తుందన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వానికి ప్రతిపక్షానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. తనకు ఓటిసి గెలిపిస్తే పేద ప్రజలకు సొంత ఇల్లు, రోడ్లు, మురుగు కాలువలు, వీధి దీపాల తోపాటు సకాలంలో ప్రతిరోజు మంచినీటిని అందించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అన్నివేళలా పేద ప్రజలకు అండగా ఉండేది కేవలం ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. ఈ ఎన్నికల్లో నిత్యం ప్రజల పక్షాన పోరాడే సిపిఎం నుండి కాంగ్రెస్, సిపిఐ, ఆమ్ ఆద్మీ పార్టీలు బలపరుస్తున్న ఉమ్మడి అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్. రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్ బాబు, అరుణ, జోన్ కార్యదర్శి విజయ్, సుభాన్, నరసింహులు, రామకృష్ణ, సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, సిఐటియు నగర కార్యదర్శి రాధాకృష్ణ, మాలిక్, లక్ష్మణ్, సిపిఐ శాఖ కార్యదర్శి మల్లేష్ ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, కుమార్, సిపిఐ ఎంఎల్ మాస్ పంథా జిల్లా నాయకులు తిరుపాల్, సిపిఎం నాయకులు క్రిష్ణ, రత్నమ్మ, రషీద, శేఖర్, హనుమంతు, అజ్మత్, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

మొదటి పేజీ తరువాయి.. ఇస్తామన్నారు. మండల కేంద్రమైన కౌతాళంలో 100 పడకల ఆసుపత్రికి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. టికెట్ల కేటాయింపులలో సామాజిక న్యాయం పాటించామన్నారు. మంత్రాలయం టిడిపి ఉమ్మడి అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలో పైసా అభివృద్ధి జరగలేదన్నారు. రోడ్లు అద్వానంగా ఉన్నాయన్నారు. విద్యార్థులకు సరైన బస్సు సౌకర్యాలు లేకపోవడంతో విద్యకు దూరమవుతున్నారన్నారు. తుంగభద్ర నదిలో నీరు పారుతున్నా నియోజకవర్గ ప్రజలకు సాగు తాగునీరు అందించడంలో వైసిపి నాయకులు విఫలమయ్యారన్నారు. సైకిల్ గుర్తుకు ఓటేసి రాష్ట్ర భవిష్యత్తుకు ప్రజలు పునాదులు వేయాలని కోరారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు తిక్కారెడ్డి, కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పంచలింగాల నాగరాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మీనాక్షి నాయుడు, సీనియర్ నాయకులు ఉలిగయ్య, మాజీ ఎంపీపీ చందా ఖాన్ సురేష్ నాయుడు, రమ కాంత్ రెడ్డి, చెన్న బసప్ప, అడివప్ప గౌడ్, సాయిబాబా, వెంకటపతి రాజు, టిప్పు సుల్తాన్, కొట్రేష్ గౌడ్, బిజెపి నాయకులు రామకృష్ణ, జనసేన నాయకులు లక్ష్మన్న, రామాంజనేయులు ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్

మొదటి పేజీ తరువాయి.. అవసరమైన ముడిసరకు, సిబ్బంది, విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రింట్, స్టేషనరీ కమిషనర్ ను అడుగగా బ్యాలెట్ పేపర్‌కు అవసరమైన ముడి సరకు, ప్రింటింగ్‌కు అవసరమైన సాంకేతిక సిబ్బంది 150 మంది వరకు ఉన్నారని సంబంధిత అధికారి జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్‌కు తెలియ జేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తి అయిన తరువాత అన్ని జిల్లాల నుంచి ఫైనల్ అయిన అభ్యర్థుల పేర్లు, గుర్తుల జాబితాను అందిన వెంటనే ప్రింటింగ్ ప్రక్రియను పూర్తి చేసి అన్ని జిల్లాలకు బ్యాలెట్ పేపర్లను పంపేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సంబంధిత అధికారులను ఆదేశించా రు. కార్యక్రమంలో కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవ తేజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కల్యాణి, ప్రింట్ అండ్ స్టేషనరీ కమిషనర్ కిషోర్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎల్.మోహన్ కుమార్ పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్స్ పరిశీలన : రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో కర్నూలు పార్లమెంట్ లోని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధిం చిన స్ట్రాంగ్ రూమ్స్‌ను జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి సృజన ఆదివారం పరిశీలన చేశారు. ఆయన నియోజకవర్గాల వారిగా కేటాయించిన రాంగ్ రూమ్స్‌ను సంబంధిత రిటర్నింగ్ అధికారుల కు వివరిం చారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాలులో జరగుతున్న పనులను అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల తో కలిసి ఎన్నికల అధికారి పరిశీలించారు.

మహారాజశ్రీ నందికొట్కూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 431/22 IN O.S.No.125/22

బోయ మండ్ల వెంకటలక్ష్మి. ...పిడిషనర్

వర్సెస్

బోయ జయరాముడు తండ్రి బోయ వెంకటస్వామి
వయసు 38 సం॥రాలు, హిందూ, వ్యాపారం,
రామపురం గ్రామం, అవుకు మండలం,
నంద్యాల జిల్లా. ...రెస్పాండెంట్

రెస్పాండెంట్ కు దావా నోటీసు

పిటిషనర్ ప్రాపర్టీ విషయమై రెస్పాండెంట్ మీద పైకోర్టులో దావా దాఖలు చేసియున్నది. సదరు దావా నందు కోర్టు వారు రెస్పాండెంట్‌కు పంపిన నోటీసులు తీసుకోనందున ఇందుమూలముగా రెస్పాండెంట్ కు తెలియజేయడమేమనగా 03.5.2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని వకీల్ ద్వారా గాని హాజరై నీకున్న ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల దావాను మీకు పరోక్షముగా తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుమేరకు)

వాయిదా తేది : 03 -5-2024

కె.భాస్కర్,
పిటిషనర్ పరం న్యాయవాది,
నందికొట్కూరు.

మహారాజశ్రీ నందికొట్కూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.125/22

బోయ మండ్ల వెంకటలక్ష్మి. ...వాది

వర్సెస్

బోయ జయరాముడు తండ్రి బోయ వెంకటస్వామి
హిందూ, వయసు 38 సం॥రాలు, వ్యాపారం,
రామపురం గ్రామము, అవుకు మండలం,
నంద్యాల జిల్లా. ...ప్రతివాది

ప్రతివాదికి దావా నోటీసులు

వాది ప్రాపర్టీ విషయమై ప్రతివాది మీద పై కోర్టులో దావా దాఖలు చేసి ఉన్నది. సదరు దావా నందు కోర్టు వారు ప్రతివాదికి పంపిన నోటీసులను తీసుకోనందున ఇందుమూలముగా ప్రతివాదికి తెలియజేయడమేమనగా 03.5.2024 తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై నీకున్న ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల దావాను మీకు పరోక్షముగా తీర్మానించెదరు.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు

వాయిదా తేది : 03 -5-2024

కె.భాస్కర్,
వాదిపరం న్యాయవాది,
నందికొట్కూరు

ఫ్యాన్ రెక్కలు ముక్కలవటం ఖాయం : బిసి

కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాటసాని చంద్రశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసిపి ఫ్యాన్ రెక్కలు ముక్కలు అవడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని శివనంది నగర్, పెండెకంటి నగర్ , గెస్ట్ హౌస్ ఏరియా, రాజు నగర్లలో టిడిపి ప్రజాగళం కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కాటసాని చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మే 13న జరిగే ఎన్నికల్లో టిడిపి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాక్షస పాలన నుండి ప్రజలకు మరో 15 రోజుల్లో పూర్తి స్వేచ్ఛ లభిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్‌ను, కాటసాని రామిరెడ్డిని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ నాయకుల ఐదేళ్ల విధ్వంసక, విద్వేష పాలనతో రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనం చేశారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీకి చెందిన 28 పథకాలు, బీసీకి చెందిన 30 పథకాలు, మైనార్టీలకు చెందిన 11 పథకాలను రద్దు చేసి వందలాదిమందిపై మారణహోమం సృష్టించిన వైసీపీ పాలనకు ముగింపు పలికే సమయం వచ్చిందన్నారు. ఐదేళ్లలో మేనిఫెస్టోలో 30 శాతం హామీలను కూడా అమలు చేయకుండా అన్ని వర్గాలవారిని వంచించిన వైసిపిని శాశ్వతంగా రాజకీయ సమాధి చేయడం ఖాయమన్నారు. జగన్ రెడ్డికి ఓటు వేయొద్దని రక్తం పంచుకొని పుట్టిన సొంత చెల్లెలే చెబుతున్నారని, తాడేపల్లి ప్యాలెస్ నుంచే కాదు, ఈ రాష్ట్రం నుంచి కూడా ప్రజలు తరిమి కొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని తెలిపారు. జగన్ ప్రభుత్వం పెంచిన విద్యుత్, ఆర్టీసీ, మద్యం ధరలు, పన్నులు, పెట్రోల్ ధరలు, బాదుడు అప్పుల వల్ల ఒక్కో కుటుంబంపైన గడిచిన ఐదు ఏళ్లలో 5 నుంచి 6 లక్షలు భారం మోపారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, పట్టణ అధ్యక్షులు ఖాసిం బాబు, వార్డు మెంబర్లు లాయర్ నాగేంద్ర రెడ్డి, టిప్ టాప్ కలాం, నాయకులు కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి వంగల పరమేశ్వర రెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ పక్కీరారెడ్డి, రాయలసీమ సలాం, రఫీ, ఎర్రబోలు పవన్ కుమార్ రెడ్డి, ఖాదర్ బాషా, సయ్యద్ హుస్సేన్, హమ్మద్ హుస్సేన్, సాదుల శివ శంకర్ రెడ్డి, కొంగని పవన్ కుమార్ యాదవ్, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

శిల్పా హయాంలోనే పేదల సొంతింటి కల సాకారం

- వైసిపి అభ్యర్థి శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి

ప్రచారం నిర్వహిస్తున్న శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

తన తండ్రి మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి హయాంలోనే దివంగత సిఎం వైఎస్ఆర్ ఆశీర్వాదంతో వైఎస్సార్ నగర్ ఏర్పాటు చేసి వందలాది మంది గూడు లేని నిరుపేదలకు ఆశ్రయం కల్పిస్తూ ఇళ్లస్థలాలను కేటాయించారని వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. తన తండ్రి బాటలోనే తాను అడుగులు వేస్తూ వైఎస్ఆర్ నగర్ నందమూరి నగర్ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేశానన్నారు. ఆదివారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 38వ వార్డు వైఎస్ఆర్ నగర్, నందమూరి నగర్ ప్రాంతాలలో వార్డు కౌన్సిలర్ తూర్పునాటి సావిత్రమ్మ, వైఎస్ఆర్సిపి నాయకులు ఇంచార్జ్ టీవీ రమణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జగనన్న చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, తాజాగా ప్రకటించిన మ్యానిఫెస్టో, మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి హయాంలో చేపట్టిన అభివృద్ధి ప్రజలకు వివరించారు. తనను మరో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకులు నరసింహారావు, అన్వర్ భాష, అంకాలయ్య, వెంకటస్వామి శెట్టి, తిరుపతయ్య, ప్రసాద్ రెడ్డి, ఆచారి, రామకృష్ణారెడ్డి, నజీర్ భాష, జాకీర్ హుస్సేన్, గుర్రప్ప శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో నాగిని రవి సింగారెడ్డి : నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు ఎన్జీవోస్ కాలనీలో వార్డు కౌన్సిలర్ దేశం సులోచన ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. వైసిపి సంక్షేమ పథకాల కొనసాగింపునకు మరోమారు ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. కౌన్సిలర్లు మురళి నారాయణమ్మ, వార్డునాయకులు, గోపాల్ రెడ్డి నారాయణ రెడ్డి, నరసింహారెడ్డి జగదీశ్వర్ రెడ్డి మోహన్ రెడ్డి, గాలి రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, చింతకుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

16వ వార్డులో ఎమ్మెలే సోదరి ప్రచారం : 16వ వార్డు ఎస్బిఐ కాలనీలో వార్డు కౌన్సిలర్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సోదరి శిల్పారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంద్యాల మరింత అభివద్ధి చెందాలంటే శిల్పా రవి రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. వార్డ్ ఇన్చార్జి రమేష్, మాజీ కౌన్సిలర్ చింత శ్రీనివాసులు, సుంకిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, లాయర్ అశోక్ రెడ్డి, శంకర్ నాయక్,అల్లూరు ప్రసాద్ రెడ్డి, నాగేంద్ర, ప్రసాద్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, రామచంద్ర రెడ్డి, విష్ణు మోహన్ రెడ్డి, రామకష్ణారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆదరించండి అండగా ఉంటాను

వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

అరికెరలో ప్రజాసమస్యలు వింటున్న విరుపాక్షి

ప్రజాశక్తి - ఆలూరు : తనను ఆదరించండి మీకు అండగా ఉండి సేవలు చేస్తానని వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి బి. విరుపాక్షి అన్నారు. ఆదివారం మండలంలోని అరికెర గ్రామంలో తో పాటు నాయకులు వైకుంఠం మల్లికార్జున చౌదరి,మసాల పద్మజ,హరి చక్రపాణి రెడ్డి, శశికళ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని డ్రైనేజీ సమస్యలను విరుపాక్షి దృష్టికి తీసుకురాగా వారి సమస్యలను వింటూ అధికారం చెపట్టగానే గ్రామంలోని సిసి రోడ్లు,డ్రైనేజీ, తాగు నీటి కొళాయి వేయించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఒక్కసారి తనను ఆదరించి గెలిపించండి మీకు అండగా ఉండి సేవలు చేస్తానని తెలిపారు. అనంతరం విరుపాక్షి సమక్షంలో 20 కుటుంబాలు వైసిపి కండువా కప్పుకొని పార్టీలో చేరారు. మండల కన్వీనర్ ఈరన్న,కో కన్వీనర్ వీరేశ్,మరకట్టు ఎల్లప్ప కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ నంద్యాల ఎంపీ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్ , ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ బాషా అన్నారు. ఆదివారం సిరివెళ్ల మండలం గోవిందపల్లి, ఇసుక పల్లి, సిరివెళ్ల గ్రామాలలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రానికి ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు గ్యారెంటీ మీద మొదటి సంతకం రాహుల్ గాంధీ చేస్తారన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమి లేదని వారు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 20 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, అలాగే కేంద్రంలోకి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తొమ్మిది గ్యారెంటీలను ప్రకటించిందన్నారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో తమకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పసుపులేటి లక్ష్మీనరసింహ, నజీర్, జిల్లా కార్యదర్శి మహబూబ్ బాషా , సలీం, శ్రీనివాస్ యాదవ్, సుబ్బయ్య, నరసయ్య, ఖాజా హుస్సేన్, అరుణ్, మహబూబ్ బాషా, ఆరిఫ్, మహమ్మద్ రఫీ మౌలానా, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పెత్తందారులకు మధ్య ఎన్నికలు

- నిజాయతీగా పని చేసే వారికి ఓటు వేయండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కొత్తపల్లి

నందికొట్కూరు నియోజకవర్గంలో పేదలకు పెత్తందారులకు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని, నీతి నిజాయతీగా పని చేసే వారికి ఆలోచించి ఓటు వేయాలని నందికొట్కూరు ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి తోగూరు ఆర్థర్ అన్నారు. ఆదివారం కొత్తపల్లి మండలంలోని పాత మాడుగుల, ఎర్రమఠం, ముసలమడుగు, గుమ్మడాపురం, సింగరాజుపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొట్కూరులో టిడిపి, వైసిపిల అభ్యర్థులు డబ్బుతో రాజకీయం చేస్తున్నారని, తాను మాత్రం ప్రజా సేవ చేసేందుకు వచ్చానని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి నేటి వరకు అనునిత్యం కరోనా సమయంలో కూడా తన ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజల మధ్యనే తిరిగి సేవలు అందించి వరల్డ్ బుక్ ఆఫ్ అవార్డును కూడా అందుకున్న ఘనత ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతుందని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిపించి తనకు అవకాశం కల్పిస్తే నియోజకవర్గంలో ఉన్న ఎత్తిపోతల పథకాల మంజూరుకు కృషి చేసి రైతుల పొలాలను సస్యశ్యామలం చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగ మధు యాదవ్, ధర్మారెడ్డి, సిపిఎం నాయకులు స్వాములు, సంజీవ రాయుడు, దాసు, ఏసన్న, దేవకుమార్, దాసు, గోపాల్, రమణ, మండల నాయకులు చంద్రారెడ్డి, సాయిరాం, లక్ష్మన్న, ఓబులేసు, మాస్టర్ ప్రసాదు, సునీల్, రాము, కుమార్, సిపిఐ నాయకులు వెంకట శివుడు పాల్గొన్నారు. **పాములపాడు :** కాంగ్రెస్ పార్టీకి ఓటు ఓటు వేసి గెలిపించాలని నందికొట్కూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్థర్ మండల ప్రజలను కోరారు. మండలంలోని పెంచికల పల్లె, మద్దూరు, కృష్ణానగర్, పాములపాడు గ్రామాలలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు. మండల నాయకులు ముడియాల రమణారెడ్డి, రామసుబ్బయ్య, శ్రీనివాసాచారి, షేక్షావలి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కొత్తపలి : ఎన్నికల ప్రచారంలో ఆర్థర్

సంక్షేమం, అభివృద్ధి జరిగి ఉంటేనే ఓటు వేయండి

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - డోన్

సంక్షేమం, అభివృద్ధి జరిగి ఉంటేనే ఓటు వేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం డోన్ పట్టణంలోని ఇందిరానగర్ 30వ వార్డులో డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, 30వ వార్డు కౌన్సిలర్ ఆర్ట్ రమణ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి వైసీపీ ప్రభుత్వంలో మీ ఇంట్లో సంక్షేమ పథకాలు అంది ఉంటేనే ఓటు వేయాలని ప్రజలను కోరారు. డోన్ నియోజకవర్గంలో 40 సంవత్సరాలు పరిపాలించిన నాయకులు ఎటువంటి అభివృద్ధి చేయలేదని, తాము కేవలం ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో పులివెందుల తరహాలో డోన్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. వచ్చే ఎన్నికలలో ప్రజలు బాగా ఆలోచించి ఎవరిని ఎన్నుకుంటే అభివృద్ధి చేస్తారో వారికే ఓటు వేయాలని కోరారు. అనంతరం కరపత్రాల ద్వారా ప్రతి ఇంటికి డోన్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సమక్షంలో ఇందిరానగర్‌లోని అక్షర స్కూల్ ప్రాంతంలో ఉన్న ఉప్పరిమద్దయ్య, చిన్నమద్దయ్య, సావిత్రి, బాల మద్దయ్య, మధు, రవి, ఈశ్వరయ్య, మాదేవి, రాజేశ్వరి, వెంకట రాముడు, రాము, రాజేష్, రంగస్వామి, రాధమ్మ, లక్ష్మీదేవి, అనిమిరెడ్డి, కళావతి, మధుశ్రీ, గాయత్రి, రవి, ఉమాదేవి తదితరులు వైసిపిలో చేరారు. వారికి మంత్రి వైసిపి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దినేష్ గౌడ్, మల్లికార్జున రెడ్డి, నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్, పట్టణ యూత్ అధ్యక్షులు ఆర్ఇ.రాజ వర్ధన్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి బుగ్గన సమక్షంలో పార్టీలోకి చేరుతున్న ఇందిరానగర్ ప్రజలు

ఎన్నికల ప్రచారంలో టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి

సిద్ధాపురం లిఫ్ట్ నుండి సాగు నీరందిస్తాం

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఇందిరేశ్వరం, శ్రీపతిరావుపేట, అమలాపురం, కృష్ణాపురం గ్రామాలలోని రైతులకు సిద్ధాపురం లిఫ్ట్ నుండి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని శ్రీశైలం ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోనిఇందిరేశ్వరం, శ్రీపతిరావుపేట, అమలాపురం, కృష్ణాపురం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ నుండి ప్రత్యేక తూముని ఏర్పాటు చేసి ఈ నాలుగు గ్రామాలకు సంబంధించి ప్రత్యేక కాలువ ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉన్న ప్రజల మధ్య చిచ్చులు పెట్టే సాంప్రదాయానికి శిల్పా చక్రపాణి రెడ్డి తెర లేపుతున్నారని అన్నారు. శ్రీపతిరావుపేట గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి, స్మశాన వాటిక ప్రధాన రహదారి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఇందిరేశ్వరం గ్రామంలో తాను గతంలో వేసిన రోడ్లపైనే నేడు స్థానిక ఎమ్మెల్యే పర్యటించి తను చేసిన అభివృద్ధిని చూసి కూడా చూడనట్లు వివరిస్తున్నారని విమర్శించారు. సిద్ధాపురం చెరువు ద్వారా పద్మ రాజా చెరువుకు సాగునీటి మళ్లించి ఈ ప్రాంత రైతులను ఆదుకుంటానని అన్నారు. కృష్ణాపురం గ్రామంలో స్థానిక వైఎస్సార్సీపీ నేతలు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను కబ్జాకు గురి చేశారని, వారిని వదిలిపెట్టేది లేదన్నారు. ఈ ఎన్నికల్లో టిడిపి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

ఆదర్శ నియోజకవర్గంగా మారుస్తా

- కోడుమూరు కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కోడుమూరు నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గ మారుస్తానని కోడుమూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.మురళీకృష్ణ అన్నారు. ఆదివారం కర్నూలులో మండలం పరిధిలోని అంబేద్కర్ నగర్లో మురళీకృష్ణ ఇంటి నుండి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడంలో గత పాలక ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారని పేర్కొన్నారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న వెంటనే పరిష్కరించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంది కేవలం కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. అందుకే ఇండియా బ్లాక్ తరపున పోటీ చేస్తున్న కాంగ్రెస్ , సిపిఎం సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో మురళీకృష్ణ

బూటకపు హామీలను ప్రజలు నమ్మరు

ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు బివై. రామయ్య, బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అబద్దాల బూటకపు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బివై రామయ్య, వై.బాలనాగిరెడ్డిలు అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారం సాతనూరు, తుమ్మిగనూరు, అగసనూరు, ఆర్లబండ, కామన్ దొడ్డి, కందుకూరు, కడదొడ్డి గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బివై రామయ్య మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అబద్దాల హామీలతో మీముందుకు వస్తుంటారని, వారి మాటలు నమ్మకండని అన్నారు. వాల్మీకి కుటుంబ సభ్యున్ని నమ్మి తనకు ఎంపీ సీటు ఇవ్వడం జరిగిందని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి వై బాలనాగిరెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, 3 పార్టీలు కలిసి కూటమిగా వచ్చిన ప్రజలు వారిని కాలగర్భంలో కలపడం ఖాయమని అన్నారు.

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న అభ్యర్థులు

మేలు చేసే ప్రభూత్వాన్ని ఎన్నుకోండి

- ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ప్రజాశక్తి - నందవరం

ప్రజలందరికీ మేలు చేసే ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వమేనని, మరోసారి ప్రజా ప్రభుత్వం కొనసాగాలంటే ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కోరారు. ఆదివారం మండల పరిధిలోని హాలహర్వి, ధర్మపురం, జగ్గాపురం, బాపూరం గ్రామాల్లో ఎన్నికల రోడ్ షో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందించి, ఎలాంటి అవినీతికి తావు లేకుండా చేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. సాధ్యం కానీ పథకాలను ప్రకటించకుండా మరోసారి నవరత్నాల పేరుతో మరోసారి అధికంగా రెండింతలు చేసి డబ్బులు అందిస్తామని తెలిపారు. అలాగే నాలుగు గ్రామాలకు తాగినీటి సమస్య ఉందని, తాగు నీటి సమస్యను శాశ్వతంగా ఎమ్మెల్యేని అయినా పరిష్కరిస్తానని వెంటనే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునెమ్మ, ఎంపీటీసీ హనుమంతమ్మ, వైకాపా సీనియ ర్ నాయకులు బసిరెడ్డి, నీలా కంటప్ప, రాఘవరెడ్డి, శివారెడ్డి గౌడ్, వీరుపాక్షి రెడ్డి, పేట శ్రీనివాస్ రెడ్డి, రామకోటిరెడ్డి, సావితమ్మ, తిమ్మప్ప, నరసరాజు, తిమ్మన్న, వెంకటేశ్వర రెడ్డి, నాగరాజు, ఉదయ్ గౌడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ఒక్కసారి అవకాశం ఇస్తే ఆదోనిని అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్

ప్రజాశక్తి - ఆదోని

ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇస్తే ఆదోని నియోజకవర్గంను అభివృద్ధి పదంలో నడిపించి తన సత్తా ఏమిటో నిరూపిస్తానని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్ అభ్యర్థించారు. ఆదివారం ఆదోని నియోజకవర్గం లోని దిబ్బనకల్ సలకలకొండ బాసరకోడు అలసంద గుత్తి గ్రామాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిపిఎం పట్టణ నాయకులు పిఎస్ గోపాల్, తిప్పన, మండల నాయకుడు తికప్ప, సిపిఐ నాయకులు అజయ్ బాబు, కల్లుబావి రాజు హాజరయ్యారు ఇండియా వేదిక మేనిఫెస్టోను స్థానికులకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్ మాట్లాడారు. ఆదోని నియోజకవర్గంలోని గ్రామాలలో సాగునీటి సదుపాయం లేకపోవడం వల్ల వర్షాధారంపైనే వ్యవసాయం సాగుతుందన్నారు. వర్షా బావ పరిస్థితి ఏర్పడితే సాగు చేసిన పంటలు చేతకందక పెట్టిన పెట్టుబడి రాక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నా పరిస్థితి ఉందని అన్నారు. బిజెపి, టిడిపి, వైసిపిలు ఒకే అజెండా అని వారిని నమ్మవద్దని దుయ్యబట్టారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా రైతులకు రుణమాఫీ కావాలన్నా కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. అనంతరం సిపిఐ నాయకుడు అజయ్ బాబు, సిపిఎం మండల నాయకుడు తిక్కప్ప మాట్లాడారు. రమేష్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలవాలని ప్రతి ఒక్కరు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం నాయకులు అయ్యప్ప, నాగరాజు,, సిపిఐ నాయకులు ఎల్లప్ప, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న రమేష్ యాదవ్

గ్రామాల అభివృద్ధికి చంద్రబాబు సిఎం కావాలి

బొగ్గుల దస్తగిరి, నాగరాజు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని టిడిపి కర్నూలు పార్లమెంటు అభ్యర్థి బస్తిపాట నాగరాజు కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి అన్నారు. ఆదివారం కర్నూలు మండలంలోని నిడ్జూరు గ్రామంలో టిడిపి నాయకుడు మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్ రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామస్తుల పరిచయ వేదిక కార్యాక్రమంలో కోడుమూరు అసెంబ్లీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరితో కలిసి కర్నూలు టిడిపి పార్లమెంట్ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కర్నూలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు తెలిపారు. కర్నూలు మండలంలోని నిడ్జూరు గ్రామంలో టిడిపి నాయకుడు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామస్తుల పరిచయ వేదిక కార్యక్రమంలో కోడుమూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరితో కలిసి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులను పరిచయం చేసుకున్న ఎంపి , ఎమ్మెల్యే అభ్యర్థులు తమను గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపి అభ్యర్థి నాగరాజు మాట్లాడుతూ గ్రామంలో పుట్టిపెరిగిన తనకు గ్రామాల్లోని సమస్యలు తెలుసన్నారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో సర్పంచి నిధులతో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయన్నారు. వైసిపి నాయకుల ప్రలోభాలకు లొం గకుండా అభివృద్ధి చేసే చంద్రబాబును గెలిపిం చుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో నిడ్జూరు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు..

పరిచయ వేదిక కార్యాక్రమంలోఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు

టిడిపిని గెలిపించండి: టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కులమత బేధాలు లేకుండా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టిజి భరత్ అన్నారు. నగరంలోని 13వ వార్డులోని ప్రశాంత్ టవర్స్, నంద్యాల గేట్, మేడం కాంపౌండ్, రాజ్ విహార్ ప్రాంతంలో, కెఇ. మాదన్న నగర్ లో టిజి భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిశారు. ప్రతి దుకాణానికి వెళ్లి దుకాణదారులతో ఆయన మాట్లాడారు. తప్పకుండా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలనికోరారు. అపార్టుమెంట్లో నివాసం ఉండే ప్రజలందరూ మే 13న తరలివచ్చి ఓటింగులో పాల్గొనాలని కోరారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. సరైన నాయకుడు, సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు ప్రతి ఒక్క ఓటు ఎంతో కీలకమని చెప్పారు. అనంతరం రాజ్ విహార్ సెంటర్లో ముస్లిం సోదరులతో ఆయన మాట్లాడుతూ కులం మతం పక్కనపెట్టి తనను గెలిపించాలన్నారు. తాము ఎలాంటి కులమత బేధాలు లేకుండా 40 ఏళ్లుగా కర్నూలులో సేవ చేస్తున్నట్లు చెప్పారు. తమ టిజివి సంస్థల తరఫున కొంతవరకే ప్రజాసేవ చేయగలమని అన్నారు. అధికారంలో ఉంటే ఇంకా ఎక్కువ సేవ చేసేందుకు, కర్నూలును అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని భరత్ పేర్కొన్నారు. టిడిపి నేతలు, బూత్ ఇంఛార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

13వ వార్డులో భరోసా యాత్రలో టి.జి భరత్

సంక్షేమానికి పట్టం కట్టండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాగలమర్రి

రాష్ట్రంలో జరుగుతన్న సార్వత్రిక ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని తిప్పనపల్లె, చిన్నబోధనం, పెద్దబోధనం, రాంపల్లె, నేలంపాడు, నగళ్లపాడు, కలుగోట్లపల్లె, మల్లెవేముల, గొట్లూరు, మద్దూరు, బ్రాహ్మణపల్లె గ్రామాల్లో ఎమ్మెల్యే రోడ్డ షో నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేసిన వైసీపీకి పట్టం కట్టాలని ఎమ్మెల్యే కోరారు. ఆళ్లగడ్డ నుండి ఎమ్మెల్యేగా తనను, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డి లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి నాయకులు భూమా కిషోర్ రెడ్డి, డాక్టర్ రామేశ్వర రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, సర్పంచులు యామా నరసమ్మ, శివమ్మ, దస్తగిరిరెడ్డి, సరోజమ్మ, మహేశ్వరి, శ్రీలత, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు షోలో మాట్లాడుతున్న గంగుల

ప్రచారంలో పాల్గొన్న మాండ్ర శివానందరెడ్డి, గిత్త జయసూర్య

మిడుతూరులో టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - మిడుతూరు : మిడుతూరులో టిడిపి మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యలు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అమూల్యమైన ఓటు టిడిపికి వేసి గెలిపించాల్సిందిగా వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, ఖాతా విష్ణువర్ధన్ రెడ్డి, ఖాతా మోహన్ రెడ్డి, శివరామరెడ్డి, గుండం రమణారెడ్డి, పల్చని మహేశ్వర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సంపంగి రవీంద్రబాబు, గుండం సర్వోత్తమ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రవికాంత్ రెడ్డి, సుభాన్, ప్రమోద్ రెడ్డి, లక్ష్మీనారాయణ, గట్టురవి, చాంద్ భాషా, కేశలు, శ్రీనివాసులు, జనసేన నాయకులు సంపత్, రవికుమార్, బిజెపి నాయకులు రాజారెడ్డి, రంగారెడ్డి, మనోహర్ రెడ్డి, వెంకట్, భరత్, ప్రమోద్, ప్రవీణ్, సంజన, రాజు, జయంత్, మహేష్, దావీదు, సుభ, శివ, సంజన, ఏసన్న, దాసు, బుజ్జన్న, యేసేపు, చెన్నయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

170 సీట్లతో టిడిపి గెలవడం ఖాయం : మాండ్ర

సార్వత్రిక ఎన్నికలలో 170 సీట్లతో టిడిపి గెలవడం ఖాయమని నంద్యాల పార్లమెంటు ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూర్ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య అన్నారు. టిడిపి మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి సగృహంలో వారు విలేకరులతో మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం హయాంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో మేలు జరిగిందని, చంద్రబాబు నాయుడు గ్రామాల్లో అభివృద్ధి, యువతకు ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాలు, ఉచిత సిలిండర్లు, 18 సంవత్సరాల నిండిన మహిళలకు 15000 రూపాయలు, రైతులకు పెట్టుబడి కోసం 20 వేల రూపాయలు ఇలాంటి ఎన్నో పథకాలు పెట్టడం వలన ప్రజలలో అధిక సంఖ్యలో స్పందన పెరిగిందన్నారు. కార్యక్రమంలో రామేశ్వర్ రెడ్డి, వంగాల శివరామిరెడ్డి, మాండ్ర సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి - పగిడ్యాల : నేటి నుంచి పగిడ్యాల గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిని కే మద్దమ్మ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, కథలు, ఆటలు ఆడించడం ఇలా ప్రతి రోజూ విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ నెల 29 నుంచి జూన్ 7వ తేదీ వరకు వేసవి విజ్ఞానం శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

15 కుటుంబాలు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో వైసీపీలో చేరారు. రామతీర్థం గ్రామానికి చెందిన సామెల్, సుగుణమ్మ, దేవ శిశుడు, దేవమ్మ, అనుకు, ప్రియాంక, ఎల్లయ్య, దివాకర్, యాకోబు, ప్రభాకర్, ప్రసన్న ,మేరమ్మ, దూది చిన్న మద్దిలేటిలు టిడిపిని వీడి ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేష్ నాయుడు, సూలం రామ్మూర్తి, ఇమామ్ ఖాసిం, తిమ్మరాజు, తుపాకుల రాముడు తదితరులు పాల్గొన్నారు. అలాగే వైసీపీ యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన 15 మంది పెయింటర్లు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. షేక్ వలి భాషా, దేవరకొండ రాముడు, మంగలి రఘునాథ్, రోహిత్, బాబయ్య, సుబ్బరాయుడు, జహంగీర్ భాష, చంద్రశేఖర్ ,ప్రదీప్, అబ్బాస్, రహమతుల్లాలకు వైసీపీ యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోని ఆహ్వానించారు.

ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరుతున్న టిడిపి నాయకులు

పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - సంజామల

సంజామల మండలం మంగంపల్లె గ్రామంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో ఉచిత 43వ మెగా వైద్య శిభిరం పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసిందని నంద్యాల శ్రీ గురురాఘవేంద్ర బ్యాంకు కోచింగ్, విద్యా సంస్థల అధినేత చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డి అన్నారు. శిబిరంలో పాల్గొన్న రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ నంద్యాల, కర్నూలు పట్టణానికి చెందిన అనుభవజ్ఞులైన డాక్టర్లతో వైద్య శిబిరంలో రోగుకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయిస్తున్నామన్నారు. వైద్య శిబిరానికి హాజరైన ప్రజలందరికీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత భోజనం ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ శిబిరంలో వెయ్యి మంది రోగులు పాల్గొనగా ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వివరించారు. ప్రతి నెలా చివరి ఆదివారం పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేకావలిరెడ్డి మాట్లాడుతూ తమ అబ్బ జ్ఞాపకార్థం పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ పేరున మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు, మోకాళ్ళ నొప్పులు, కంటి, ఊపిరితిత్తులు, స్త్రీ, చెవి, ముక్కు, గొంతు, దంత, చర్మ తదితర వ్యాదులకు వైద్యసేవలు అందించి మందులను ఇస్తున్నామన్నారు. కోవెలకుంట్ల, సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొన్నారు.

మంగంపల్లిలో డాక్టర్లు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా డాక్టర్ రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మధు చిన్న పిల్లల ఆసుపత్రిలో డాక్టర్ రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా మధు చిన్న పిల్లల ఆసుపత్రి, ఐఎంఏ ఆధ్వర్యంలో తలసేమియా పిల్లల కోసం, గర్భిణీ స్త్రీల కోసం రక్తదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా డాక్టర్ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ తన జన్మదినోత్సవం సందర్భంగా ఆసుపత్రి లో ప్రతి ఏటా రక్తదాన కార్యక్రమాలు చేపట్టి తలసేమియా పిల్లలకు, గర్భిణీ మహిళలకు ఉపయోగపడటంతో పాటు, ప్రమాదల్లో గాయపడిన వారికీ మేలు జరుగుతుందన్నారు. ఐఎంఏ అధ్యక్షురాలు వసంత, వైద్యులు నర్మద, మనోహర్ రెడ్డి, మహమ్మద్, సతీష్, విక్రమ్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పలువురు వైద్యులు, ప్రముఖులు డాక్టర్ రాకేష్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

రక్తదానం చేస్తున్న పలువురు వైద్యులు, సిబ్బంది

టిడిపిలో చేరిన పెట్నికోట వైసిపి నాయకులు

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొలిమిగుండ్ల మండలం పెట్నీకోట గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు టిడిపిలో ఆదివారం చేరారు. టిడిపి నాయకులు గొంగటి హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆకుల వెంకట శివ రెడ్డి, కొప్పుల శివరామి రెడ్డి, నామల రవీంద్ర, దూదేకుల దస్తగిరి, గొంగటి వెంకటరామిరెడ్డి, గొంగటి నాగిరెడ్డి, గొంగటి పవన్ కళ్యాణ్ రెడ్డి, కుమ్మరి సుబ్బారాయుడు, కదిరి కష్ణారెడ్డి, కొప్పుల నాగేంద్ర రెడ్డి, మంగలి లక్ష్మి నారాయణ, మంగలి మహేష్, వంగళ సాయి కుమార్ రెడ్డి తదితర 30 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. బీసీ జనార్థన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. అందరం 20 రోజులు కష్టపడి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందామని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు

'బలాయి కర్నే వాలి సర్కార్ బాబుకి హై'

- మాజీ మంత్రి ఏరాసు ప్రతాప రెడ్డి

ప్రజాశక్తి - వెలుగోడు

'ఏపికు బలాయి కర్నే వాలి సర్కార్ బాబుకి హై తో సూచ్ సమజ్ కర్ కో.. టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి కో అప్నే ఓట్ దాల్కో జితాయియే' అని మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి హిందీలో మాట్లాడి ప్రజలను ఉత్సాహపరిచారు. ఆదివారం వెలుగోడులో మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి మదీనా మసీదు, ఎస్సి కాలనీ మీదుగా పాతబస్టాండ్ అరుగుల వద్దకు ర్యాలీ చేపట్టారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సైకో పాలనలో ప్రజలు విసిగి పోయారని అన్నారు. తెలుగుగంగలో నీరు లేక రైతులు ఇబ్బంది గురి అవుతున్నారని అన్నారు. వైసీపీలో అభివద్ధి లేకుంటే ఓటు అడగనని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి ఎన్నో మీటింగ్‌లలో చెప్పిన క్లిప్పింగ్‌లలో చూడండన్నారు. మరి అభివృద్ధి ఎక్కడో చూపించాలని, అభివృద్ధి చేయని ఎమ్మెల్యే శిల్పా శ్రీశైలం నియోజక వర్గంలో ఎందుకు నామినేషన్ వేశారో అర్థం కావడం లేదన్నారు. బాబు సూపర్ 6 పథకాలు అభివృద్ధి పథంలో తీసుకెళ్లుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు రాఘవరెడ్డి, సిరివెళ్ల రజాక్, అన్నారపు శేశిరెడ్డి, అబ్దుల్ కలాం, డాక్టర్ జాకీర్ హుస్సేన్, అమీర్ హంజా, మోత్కురు రామానాయుడు, బాల రామకృష్ణారెడ్డి, గాండ్ల శివన్న, పెద్ద సామన్న, రఘు స్వామి రెడ్డి, మోమిన్ రసూల్, హిదాయత్ అలీ ఖాన్, అమీర్ అలీ ఖాన్, ఎల్లాల కృష్ణుడు, జనసేన షాలు బాషా, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏరాసు, పక్కన బుడ్డా రాజశేఖర్ రెడ్డి, శబరి

మాట్లాడుతున్న సర్పంచ్ మాధవరం ప్రకాశం

అవమానించారంటూ దళిత సర్పంచి ఫిర్యాదు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : పారుమంచాల గ్రామంలో శనివారం జరిగే పూజా కార్యక్రమాలను తిలకించేందుకు వెళ్లిన తనను అగ్రకులాలకు చెందిన ఓ వ్యక్తి అవమానపరచారంటూ ఆ గ్రామ సర్పంచి దళిత మాధవరం ప్రకాశం ఆదివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సర్పంచి మాట్లాడుతూ పూజ కార్యక్రమాలు, హరికథ జరుగుతుండగా అక్కడికి చూసేందుకు వెళితే తనని బయటకు వెళ్లమని ఓ వ్యక్తి అవమానించాడని, దళితున్ని కావడంతో బయటకు పొమ్మన్నాడని ఆరోపించారు. దళిత సర్పంచినైన తనను అవమాన పరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. కార్యక్రమంలో మాధవరం పుల్లంరాజు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్ణ, రంగస్వామి, అల్లబకాస్, పెద్ద శాంతులు తదితరులు పాల్గొన్నారు.

రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శ్రీనివాసులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : జిల్లాలో జరిగే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను ఆన్లైన్ సాఫ్ట్వేర్‌లో పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్లో నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం, శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు పంకజ్ కుమార్, ఆళ్లగడ్డ, నంద్యాల, బనగానపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు అన్నవి దినేష్ కుమార్, పోలీస్ అబ్జర్వర్ హిమాన్షు శంకర్ త్రివేది, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, సంబంధిత ఎన్ఐసీ అధికారులతో కలిసి కలెక్టర్ పోలింగ్ అధికారుల రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1711 పోలింగ్ కేంద్రాలకు పరిశీలకుల సమక్షంలో పోలింగ్ సిబ్బందిని అసెంబ్లీ నియోజక వర్గాలకు కేటాయిస్తూ రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేశామన్నారు. ఎన్ఐసీ రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తూ ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అంగన్వాడీ వర్కర్స్‌ను ఓపిఓలుగా నియమిస్తూ వారిని రిజర్వులో ఉంచామని తెలిపారు.

వైసిపి పాలనలో ప్రజల ఆస్తులకు రక్షణ లేదు : గౌరు చరిత

ప్రజాశక్తి - పాణ్యం : వైసిపి పాలనలో ప్రజల ఆస్తులకు రక్షణ లేదని పాణ్యం ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి గౌరు చరిత అన్నారు. ఆదివారం మండలంలోని కొణిదేడు, పాణ్యంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి మ్యానిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలతో ఏ మూలకు సరితూగదని అన్నారు.ల్యాండ్ టైటిల్ ఆక్ట్ తో ప్రజల ఆస్తులు దోచుకోవడానికి సిద్ధంగా ఉన్నారని వైసిపి ప్రభుత్వం పై ఘాటు విమర్శలు చేశారు. భూ కబ్జాదారుల నుండి పాణ్యంను కాపాడుకోవాలంటే రెండు ఓట్లు టిడిపి గుర్తు సైకిల్ పై వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు జయ రామ్ రెడ్డి, కొణిదేడు రాం పుల్లారెడ్డి, సునిశ్ కుమార్ రెడ్డి, రమణ మూర్తి, రంగ రమేష్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గౌరు చరితా రెడ్డి

మాట్లాడుతున్న టిడిపి అభ్యర్థి బీవీ

టిడిపితోనే మహిళా సాధికారత

- టిడిపి అభ్యర్థి బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మహిళా సాధికారత తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాలు యందు ఉమ్మడి ఎన్డీఏ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మహిళల ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో ఆర్థిక స్వాలంబన తీసుకురావడం కోసం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేశారన్నారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకోసం చేపట్టబోయే అద్భుత పథకాలను గురించి వివరించారు. ఎన్నికలలో ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకొని పని చేయాలని కోరారు.

టిడిపిలో చేరిన నిలకంఠప్ప

ప్రజాశక్తి - ఆదోని

మీనాక్షి నాయుడును కలిసిన నీలకంఠప్ప

కాంగ్రెస్ ఆదోని నియోజకవర్గం ఇన్చార్జి నీలకంటప్ప ఆదివారం టిడిపిలో చేరారు. కౌతాళం పర్యటనకు వచ్చిన మాజీ సీఎం టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్ర బాబు సమక్షంలో మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో పసుపు కండువా వేసుకున్నారు. అనంతరం నీలకంఠప్ప మాట్లాడుతూ 43 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ఆదోనిలో ఆ పార్టీ అభివృద్ధికి తన వంతుగా కృషి చేశానని, కాంగ్రెస్‌లో క్రమశిక్షణ లోపించిందని, నాయకులకు గౌరవం తగ్గిందన్నారు. ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపుల్లో నూ కనీసం సమాచారం ఇవ్వలేదని, మనస్థాపం చెంది పార్టీని వీడామన్నారు. టిడిపి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

శ్రీ మఠంలో దేవాదాయ కమిషనర్

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీ రాఘవేంద్రస్వామిని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ ఆదివారం దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆయనకు శ్రీ మఠం ఎఎఒ మాధవశెట్టి మేనేజర్ యస్కే శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేం ద్రతీర్థులు ఆయనకు శేష వస్త్రం ఫల మంత్రాక్షతలు మెమొంటో అందజేసి ఆశీర్వదించారు. ఆయన వెంట దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

శ్రీమఠం పీఠాధిపతితో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ

పోలింగ్ కేంద్రాల్లో వివరాలు ఉంచాలి

ఎన్నికల అబ్జర్వర్

ప్రజాశక్తి - ఆదోని

సూచనలు చేసిన ఎన్నికల అబ్జర్వర్

పోలింగ్ కేంద్రాల్లో పొలింగ్‌కు సంబంధించిన వివరాలు ఉంచాలని ఎన్నికల అబ్జర్వర్ మిర్ తారిఖ్ అలీ సూచించారు. ఆదివారం ఆదోని మండలం అరేకల్, పెద్ద పెండగల్, సాంబగల్, చిన్న పెండగల్, నెట్టకల్లు, బైచిగిరి, నాగలాపురం, కపటి, పెసల బండ, సుల్తానాపురం, దొడ్డనగెరి, కొత్తూరు, మాంత్రికి గ్రామాల్లోని 20 పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. అబ్జర్వర్ మాట్లాడుతూ పొలింగ్ జరిగే రెండు రోజుల ముందు పోలింగ్ కేంద్రం నంబర్, ఓటర్ల సంఖ్య, పురుషులు, మహిళలు, ఇతరుల ఓటర్ల సంఖ్య వివరాలు ఉంచాలన్నారు. పొలింగ్ కేంద్రం నుండి వంద మీటర్ల దూరం వరకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ఒకే ప్రదేశంలో రెండు పొలింగ్ కేంద్రాలు ఉంటే ప్రతి పొలింగ్ కేంద్రానికి బరికెడ్స్, ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లకు, పొలింగ్ సిబ్బందికి మౌలిక వసతులు త్రాగు నీరు, విద్యుత్, టాయిలెట్స్, ఎండా తీవ్రత ఎక్కువగా ఉన్నందున షామియానా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల పోలింగ్ రెండు రోజుల ముందు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహఃశీల్దార్ హసీనా సుల్తానా, సెక్టరల్ ఆఫీసర్లు, బిఎల్వోలు పాల్గొన్నారు.

టిడిపిని వీడి వైసిపిలోకి చేరిక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మెల్యే ఎర్రకోట చెన్న కేశవరెడ్డి సమక్షంలో చేరుతున్న నాయకులు

ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సమక్షంలో కడిమెట్ల, రాళ్ల దొడ్డి గ్రామాలను చెందిన 250 కుటుంబాలు టిడిపి నుండి వైసీపీలో చేరారు. ఆదివారం ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో 150 కుటుంబాలు చేరాయి. టీడీపీ కూటమి అభ్యర్థి దగ్గరికి పని మీద వెళ్తే, కస్సుమని కసురుకొనే కసురుబాట్లు, చంద్రబాబు వస్తే వచ్చేది కరువు కాటకాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కడిమెట్ల గ్రామ టిడిపి నాయకులు ఇడిగ దుబ్బ ఉరుకుందు, మల శేఖర్, దర్గయ్య, బి. కేశన్న తో పాటు 200 మందికి రాళ్లదొడ్డి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బి. తిమ్మప్ప, దస్తగిరి,బి. రంగన్న, బి. రామంజీనేయ్య, బి. తిమ్మప్ప, మద్దలేటి, బడేసాబ్, బి. గుంటెప్ప, చంద్ర శేఖర్, రంజాన్, పరమేష్, రంగన్న, చిన్న బడేసాబ్, 50 కుటుంబలకు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ కేశన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సాగు తాగునీరు అందించి వలసలు ఆపుతాం

ఇండియా వేదిక అభ్యర్థి మురళి కృష్ణరాజు దొర

ప్రజాశక్తి - కోసిగి

ఓటర్లను అభ్యర్థిస్తున్న ఇండియా వేదిక నాయకులు

మండలంలో సాగు, తాగు నీరు అందించి వలసలు ఆపుతామని మంత్రాలయం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి (ఇండియా వేదిక అభ్యర్థి) మురళీకృష్ణ దొర అన్నారు. ఎనికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎల్లమ్మ దేవాలయం నుండి రైల్వే స్టేషన్ వరకు, అదేవిధంగా మారెమ్మ టెంపుల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా మార్కండేయ దేవాలయం వరకు కోసిగయ్య తేరు మైదానంలో ప్రచారం నిర్వహించారు. అంతకుముందు కోసిగి ఎల్లమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ఆనాటి నుంచి ఈనాటి వరకు పాలించిన పాలకుల్లో చిత్తశుద్ధి లేకపో వడం వల్ల ఈ ప్రాంతం ఎడారిగా మారిందని ఆయన అన్నారు. సాగునీరు లేక తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు.కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఈ ప్రాంతంలో సాగునీరు తాగునీరు అందించి వలసలు నివారిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎ,ం సిపిఐ నాయకులు మల్లయ్య, తిక్కన్న, రాముడు, వీరేష్, భాస్కర్ యాదవ్, గోపాల్, వీరేష్, రాజు, వీరేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపిని వీడి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానిస్తున్న బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి

ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి సమక్షంలో మండలంలోని కడివెల్ల, పెసలదీన్నె గ్రామాల వైసీపీ నాయకులు టిడిపిలోకి చేరారు. వీరికి బిజెజె కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు టిడిపి గెలిస్తేనే బాగుపడుతుం దన్నారు. పార్టీలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బివి జయ నాగేశ్వర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు.

అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం : టిడిపి

ప్రజాశక్తి- హోళగుంద : ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఓటర్లకు వివరించారు. బి వీరభద్ర గౌడ్‌ను ఆదరిం చండి ఆలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. ఆదివారం తెదేపా మండల నాయకులు కార్యకర్తల కలిసి మండల కేంద్రమైన హోళ గుంద రెండవ వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తిప్పయ్య, తెదేపా మాజీ కన్వీనర్ కోనేరు దుర్గయ్య, మైనారిటీ సంఘం నాయకులు ఆదాం, బిజెపి నాయకులు చిదానంద, తెదేపా నాయకులు ఈరప్ప ఎర్రి స్వామి, రాజన్న, లక్ష్మన్న, మల్లయ్య, సూరన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

హెచ్ మురవనిలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - పెద్దకడబూరు

ప్రచారం చేస్తున్న నాయకులు

మండల పరిధిలోని హెచ్ మురవని గ్రామంలో వైసీపీ రాష్ట్ర యువజన నాయకులు వై ప్రదీప్ రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్రెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బాలనాగిరెడ్డిని నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రవి చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ రఘురాం, దేవదానము, పూజారి ఈరన్న, పరమేష్, పెద్దకడబూరు సర్పంచ్ రామాంజనేయులు, ముక్కరన్న,అర్లప్ప తదితరులు పాల్గొన్నారు.

పెళ్లితో ఒక్కటైనా 17 జంటలు

పెద్ద హ్యాట్టలో సామూహిక వివాహాలు

ప్రజాశక్తి-హోళగుంద

హోళగుంద మండలం పెద్ద హ్యాట గ్రామంలోని హంపి వీరుపాక్షేశ్వర స్వామి దేవాలయంలో బళ్ళారి పారిశ్రమిక వేత్త ఆనంద్ గౌడ్ కుటుంసభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం 17 నూతన జంటలకు సామూహిక కళ్యాణం జరిపించారు. నూతన వదువరులకు తాళిబొట్టు,వస్త్రాలు సమర్పించి అంగ రంగ వైభోవంగా పెళ్లి జరిగింది. గత మూడేళ్లుగా ఆనంద్ గౌడ్ కుటుంబ సభ్యులు సామూహిక వివాహాలు జరిపిస్తున్నట్లు ముద్దన్నాగౌడ్ తెలిపారు. వివాహ కార్యక్రమాలను రచయ్య శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించాడు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పంపరెడ్డి,కుపేంద్ర గౌడ్, ముద్దన్నాగౌడ తదితరులు పాల్గొన్నారు. వివాహ వేడుకలను చూసేందుకు చుట్టూ పక్కల గ్రామాలనుండి ప్రజలు వెలసంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పంపరెడ్డి,కుపేంద్ర గౌడ్, ముద్దన్నాగౌడ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు మృతి

నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - మంత్రాలయం

మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో దళిత సంగటి దేవరాజు (54)అనే రైతు అప్పుల బాధతో గుండె పోటుకు గురై మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల సమయంలో ఇంటి వద్ద చేసిన అప్పులు ఎలా తీర్చాలనే ఆందోళనతో ఆలోచనలో ఉన్నట్లు ఉండి కూర్చుని ఉన్నచోట కుప్పకూలారని తెలిపారు. మృతునికి భార్య జయమ్మ,ఒక కొడుకు ముగ్గురు కూతుర్లు ఉన్నారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ రాఘవేంద్ర రెడ్డి సోదరులు మాధవరం గ్రామం మాజీ సర్పంచ్ ఎన్ రఘునాథ్ రెడ్డి గ్రామానికి వెళ్లి మతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

29న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి- దేవనకొండ

మండల పరిధిలోని బంటుపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి తిరుణాల ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 29వ తేదీన రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆదివారం గ్రామస్తులు విలేకరులకు తెలిపారు. పోటీల్లో పాల్గొని వషభ యజమానులు ఈనెల 29వ తేదీ వరకు ప్రవేశ రుసుము రూ 500 చెల్లించాలని తెలిపారు. మొదటి,రెండవ, మూడవ, నాలుగవ, ఐదవ బహుమతుల కింద రూ. 30 వేలు, 20, 15,10,5 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు 9652252362, 9704905276 నెంబర్లను సంప్రదించాలన్నారు.

గూడ్స్ బోగీలో మంటలు

ప్రజాశక్తి - చిప్పగిరి : గుంతకల్ రైల్వే డివిజన్లోని చిప్పగిరి మండలం నేమకల్ రైల్వేస్టేషన్లో నిలిచి ఉన్న గూడ్స్ బోగీలో ఆదివారం మంటలు చెలరేగాయి. గుంతకల్‌కు చెందిన అగ్నిమాపక సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఇదూరు బాష, ఫయాజ్, సాయి, రవి మంటలను ఆపివేశారు. రైల్వే స్టేషన్లో ఆగి ఉన్న గూడ్స్ స్వీపర్ 14 భోగి ఉన్నాయి. వీటిలో ఒక భోగిలో మంటలను మంటలు అంటుకు న్నాయి. ఇది ఈ నెలలో రెండోసారి అని మాస్టర్ ముజేష్ కుమార్ తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉండడంతో బొగ్గు భోగిలలో ఇలాంటి మంటలు రావడం సాధారణమని వివరించారు. పేరుగా ఒకవైపు ఉంచడం వల్ల వచ్చి పోయే రైళ్లు యధావిధిగా తిరుగుతున్నాయని వివరించారు. ఒక లైన్‌లో విద్యుత్ సరఫరాను నిలిపివేసి అదుపు చేసినట్లు చెప్పారు.

ప్రమాదవశాత్తు అరటి పంట దహనం

ప్రజాశక్తి - మహానంది

మహానంది మండలంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి అరటి పంట దగ్ధమైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. శ్రీనగరం గ్రామానికి చెందిన రైతు వేమయ్య మహానంది ఫారం-నందిపల్లె గ్రామాల మధ్య రెండు ఎకరాలలో అరటి పంటను సాగు చేశారు. అరటి తోటలో ఎండిన మట్టలకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో అరటి తోటతోపాటు, బిందు సేద్యం పరికరాలు కాలిపోయాయని రైతు వాపోయాడు. వెంటనే అక్కడి స్థానికులు నంద్యాల అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో, వారు అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. దీంతో సుమారు మూడు లక్షల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

సిపిఎంకు పిఎన్ఎం కళాకారుల సంఘీభావం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పాణ్యం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి డిగౌస్ దేశాయి కి ప్రజానాట్య మండలి కళాకారులు సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ మేరకు ఆదివారం

పిఎన్ఎం కళాకారులతో గౌస్ దేశాయ్

నన్నూరు , బస్తిపాడులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎన్ఎం కళాకారుల బృందం అభ్యర్థిని కలిసి సంఘీభావం తెలిపారు. వారు డబ్బులు వాయిస్తూ దరువులకు అనుగుణంగా కాలు కదిపి నృత్యం చేశారు. కళాకారులు ప్రదర్శించిన డప్పు నత్యం స్థానిక ప్రజల దృష్టిని ఆకర్షించాయి. సంఘీభావం తెలిపిన వారిలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు నాగస్వాములు, బతుకన్న, సురేష్, మధు, బాలరాజు, నాగరాజు, లక్ష్మి హసీనాఉన్నారు.

అభివృద్ధి చేస్తాం ఆదరించండి

కర్నూలు కాంగ్రెస్ అభ్యర్థి జిలానిబాష

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

గత పది సంవత్సరాలుగా కర్నూలు నగరం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని , అన్నివిధాల అభివృద్ధి చేస్తామని ఆదరించాలని కర్నూలు కాంగ్రెస్ అభ్యర్థి జిలాని బాష కోరారు. తాగునీటి సమస్య సాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎలాంటి పరిశ్రమలు లేవని, నిరుద్యోగులకు ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొస్తామన్నారు. ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమలు వస్తాయన్నారు. రాయితీలు వస్తాయన్నారు. నిరుద్యోగ సమస్య తీరుతుందని, ప్రతి ఒక్కరు తమ కుటుంబాన్ని పోషించుకునే శక్తి వస్తుందన్నారు. రైతు రుణమాఫీ చేస్తామని, వీటితోపాటు కాంగ్రెస్ ప్రకటిస్తున్న పాంచ్‌న్యాయ్, పచ్చీస్ గ్యారంటీలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు.

'జగనాసుర రక్త చరిత్ర' పుస్తకం విడుదల

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిసి తదితరులు

ప్రజాశక్తి - బనగానపల్లె

జగన్ అరాచక పాలన అంతం-కూటమి పంతం అంటూ కూటమి 'జగనాసుర రక్త చరిత్ర' పేరుతో రూపొందించిన చార్జిషీట్ పుస్తకాన్ని మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బిసి జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కాటసాని చంద్రశేఖర్ రెడ్డి, యువనాయకులు కాట్రేడ్డి మల్లిఖార్జున రెడ్డి, నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆదివారం విడుదల చేశారు. నాయకులు మాట్లాడుతూ వైసిపి పెత్తందారీ పాలనలో రాష్ట్రం విధ్వంసం అయిందన్నారు. ఏ మాత్రం విశ్వసనీయత, నైతికత లేని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని విమర్శించారు. సొంత బాబాయిని గొడ్డలి పోటుతో పొట్టన పెట్టుకున్న దుర్మార్గుడని మండిపడ్డారు. ఐదేళ్ల నిరంకుశ పాలనలో ధరలు, పన్నులు, చార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై రూ.10 లక్షల భారం మోపినందుకు, విషపూరిత మద్యం పోసి, 35 లక్షల మంది ఆరోగ్యాలు పాడు చేసి, 30 వేల మంది మహిళల మాంగల్యాలను తెంచినందుకు, 10 సార్లు కరెంట్ చార్జీలు పెంచి, రూ. 75 వేల కోట్ల భారాలు మోపినందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 100కు పైగా గత టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు రద్దు చేసినందుకు, అమ్మ ఒడికి 13 వేలు మాత్రమే ఇచ్చి నాన్న బుడ్డితో లక్ష కొట్టేస్తూ పేదలను మోసం చేస్తున్నందుకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను 600 మందిని హత్య చేసినందుకు, ఇసుక మాఫియాతో 42 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్నందుకు, అమరావతిపై మాట తప్పినందుకు, రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్, క్యాపిటల్‌గా మార్చి యువతను నిర్వీర్యం చేసినందుకు, కోడికత్తి, గులకరాయి డ్రామాలు ఆడినందుకు, తాడేపల్లి ప్యాలెస్‌లో చిరంజీవి, రాజమౌళి లాంటి సినీ పెద్దలను

జగనాసుర రక్తచరిత్ర పుస్తకాన్ని విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసి, తదితరులు

అవమానించినందుకు ఇలా ఎన్నెన్నో, నేరాలు, ఘోరాలు చేసినందుకు జగనాసుర రక్త చరిత్ర అంటూ జగన్ అరాచక పాలనపై ఎన్‌డిఎ కూటమి ఆధ్వర్యంలో రూపొందిన చార్జిషీట్‌ను ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉప సర్పంచి బురానుద్దీన్, టిడిపి ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, టిడిపి నాయకులు రాయలసీమ సలాం టిప్ టాప్ కలాం, బొబ్బల రామమద్దిలేటి రెడ్డి, గౌండబాబు ,మహబూబ్ బాషా, జనసేన, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రజకులకు అండగా ఉంటాం

ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, టిజి.భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రజకుల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు అన్నారు. రజకుల ఆత్మీయ సమావేశంలో ఆయన కర్నూలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టిజి భరత్‌తో కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ రామారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అన్ని కులాలు, మతాల వారిని సమానంగా గౌరవిస్తుందని తెలిపారు. రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చేందుకు తమ పార్టీ కట్టుబడి ఉందన్నారు. వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. తమ ప్రభుత్వం రాగానే రజకుల సమస్యలన్నీ తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు. ఇక కర్నూలులో టిజి భరత్‌ను ఎమ్మెల్యేగా, బస్తిపాటి నాగరాజును ఎంపీగా గెలిపించాలని ఆయన కోరారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్న టిజి భరత్‌ను గెలిపిస్తే కర్నూలు ప్రజల కష్టాలు తీరడంతో పాటు ఈ ప్రాంతంసైతం అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ కర్నూలులో తాను గెలిచిన తర్వాత రజకుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు తప్పకుండా కృషి చేస్తానని చెప్పారు. తన తండ్రి టిజి

రజకుల సమావేశంలో మాట్లాడుతున్న టిజి.భరత్, వేదికపై ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు,

వెంకటేష్ అధికారంలో ఉన్నప్పుడు నిర్మించిన కమ్యూనిటీ హాల్స్‌ను ఈ వైసిపి ప్రభుత్వం సచివాలయాలుగా మార్చేసిందని మండిపడ్డారు. తమ ప్రభుత్వం వచ్చాక పేద, మధ్య తరగతి ప్రజలు ఫంక్షన్లు చేసుకునేందుకు కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటుచేసే దిశలో ముందుకు వెళతామన్నారు. జనసేన ఇంచార్జి అర్షద్, రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యులు వెంకటేష్, రజక సంఘం నాయకులు గణేష్, లింగమయ్య, రాధమ్మ, రేణుక, భువనేశ్వరి, సూర్య నారాయణ, చంద్రశేఖర్, వెంకటేష్, రాంబాబు, శేషన్న పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో ఆదిమూలపు సతీష్

ప్రజాశక్తి-కర్నూలు క్రైం: వైసిపి ప్రభుత్వం రెండో సారి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని కోడుమూరు వైసిపి, అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, కుడాఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. కర్నూలు పట్టణం 38వ వార్డు ముఖర్జీ

వైసిపి ప్రభుత్వంతో సంక్షేమ పథకాలు

నగర్, సమత నగర్‌లో కార్పొరేటర్ విక్రంసింహా రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన ముఖ్య నాయకులకు వైసిపి కార్యకర్తలు, అభిమానులు, వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికారు.సతీష్, కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం మళ్లీ వస్తుందని పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. జగనన్న అందించిన పథకాలు ఏ రాష్ట్రంలో కూడా లేవని జగనన్న అన్ని వర్గాల ప్రజలకు కులాలకు, మతాలకు అతీతంగా మంచి చేశారని అన్నారు.. అలాగే నిన్న ప్రకటించిన వైసిపి మేనిఫెస్టో పేదలకు మరింతగా లబ్ధి చేకూర్చే విధంగా ఉందని అన్నారు. కోడుమూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతానని డాక్టర్ ఆదిమూలపు సతీష్ తెలిపారు.. విద్య వైద్యం అందరికీ అందేలా చూస్తామన్నారు. చంద్రబాబు కూటమికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. మే 13 న పోలింగు రోజు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, ఎంపీ అభ్యర్థి బివై రామయ్యను అధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా అందించాలని కోరారు.

దూర దృష్టి లేకనే ఎండల తీవ్రత

సిలంబం వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ శంకర్ శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రతి ఒక్కరిలో పర్యావరణ పరిరక్షణపై దూర దృష్టి లేకపోవడం వల్లే ఇలాంటి వేసవి వడగాల్పుల వేసవి మండుటెండలను చూస్తున్నామని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు .కర్నూలు నగరంలోని మున్సిపల్ హైస్కూలు మైదానంలో శిక్షకుడు రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిలంబం వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా తీవ్ర వడ గాల్పులతో కూడిన వేసవి మండుటెండలు మానవజాతిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని చెప్పారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే మానవజాతి మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మానవాళి చేస్తున్న తప్పిదాల వల్లే ఇలాంటి ఉపద్రవాలు ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా మొక్కలు పెంచకపోవడం విపరీతంగా పెట్రోల్ ,డీజిల్ ఆటోమొబైల్స్ వినియోగం వంటివి ఎక్కువ కావడం వల్ల భూమి వేడెక్కి ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు. వీటికి తోడు వాయు కాలుష్యం ,నీటి కాలుష్యం వంటివి ఇలాంటి పరిస్థితులకు కారణభూతమవుతున్నాయని చెప్పారు. వీటివల్లనే అకాల వర్షాలు, ఊహించని విధంగా అత్యధిక ఉష్ణోగ్రతలు

నమోదవుతున్నాయని వివరించారు. ఇక శిలంబం క్రీడా విషయానికి వస్తే ఈ క్రీడా మన దేశానికి సంబంధించిన ప్రాచీన క్రీడగా ఆయన అభివర్ణించారు..ఈ క్రీడను సాధన చేయడం వల్ల క్రీడాకారులు శ్వాసపై నియంత్రణ పెంపొందించుకునే అవకాశం ఉందని ,దీనివల్ల మనిషిలో ఏకాగ్రత ,మానసిక, శారీరక ఆరోగ్య సామర్థ్యం పెరిగి చదువులోనూ రాణించే అవకాశం ఉందని వివరించారు.కర్నూలు నగరంలో క్రీడల అభివృద్ధికి తన వంతు సహకారం నిరంతరం ఉంటుందని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ వెల్లడించారు.